www.siridaily.com
తెలుగు డిజిటల్ న్యూస్
# సిరి
...People Voice
శనివారం | ఫిబ్రవరి 8, 2025 | సంపుటి-1 | సంచిక-58 | పేజీలు-8

## త్వరలోనే హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు

ఫిర్యాదులన్నింటినీ క్షుణ్ణంగా విచారిస్తున్నాం
రాజగోపాల్ నగర్‌లే అవుట్ సమస్యను పరిష్కరిస్తాం
హైడ్రా కమీషనర్ ఏవీ రంగనాథ్
అమీన్‌పూర్ పరిధిలో పలు లే అవుట్లను పరిశీలించిన హైడ్రా టీమ్

2



# పల్లెపోరుకు.. సన్నద్ధం!




ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,648 పంచాయతీలు, 14,340 వార్డులు

పంచాయతీలకు చేరుకున్నఎన్నికల సామాగ్రి

రిజర్వేషన్లపై ఆశావాహుల్లో ఉత్కంఠ

ముందుగా పరిషత్ ఎన్నికలా..? పంచాయతీ ఎన్నికలా ?

### పరిషత్ ఎన్నికలకు మొదలైన కసరత్తు

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ త్వరలో వెలువడుతుందని రాష్ట్ర మంత్రుల ప్రకటనలతో పల్లెల్లో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది..ముందుగా సర్పంచ్ ఎన్నికలా...లేక మండల పరిషత్ ఎన్నికలు వస్తాయా అనే చర్చ జోరుగా సాగుతోంది. సాధ్యమైనంత త్వరగా గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఎప్పుడు షెడ్యూల్ ప్రకటించినా ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు ఉమ్మడి మెదక్ జిల్లాలో కలెక్టర్ల దిశా నిర్దేశంతో అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఇప్పటికే ఎన్నికల సామాగ్రిని సిద్ధం చేశారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల పీఓలు, సిబ్బంది నియామకం తదితర వాటిపై నివేదికలను తయారు చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.. - (ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్)

2

## ఆందోళనలు చేస్తున్నా ఆగని పనులు

ప్రజలకు శాపంగా మారిన డంపింగ్ యార్డు
ప్రమాదకరంగా పంటల సాగు
మూడవరోజు నల్లవల్లిలో ఆందోళన
కొనసాగుతున్న పోలీస్ పహారా

2



## పర్యావరణ పరిరక్షణ ఎక్కడ?

సంగారెడ్డి శివారులో భారీగా చెట్ల నరికివేత

జోరుగా ఇటుక బట్టీలు..

అక్రమ ఇసుక రవాణా వ్యాపారం

చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు..

రాజకీయ నాయకుల అండదండలు

3



# ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్రగాయాలు

**గజ్వేల్, ఫిబ్రవరి 7 సిరి న్యూస్ః**

సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు వద్ద తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రింగ్ రోడ్డు వద్ద జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించారు. ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు సమీపంలోని రాజీవ్ రాహదారిపై కారు ముందు వెళుతున్న లారీని ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడినట్లు గజ్వేల్ సిఐ సైదా తెలిపారు. ఇద్దరు తీవ్రంగా గాయ పడటంతో...వారిని సమీపంలోని గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. కాగా మృతులు గోదావరిఖనికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు.లింగం (48) ప్రణయ్ (24) గా గుర్తించారు. గోదావరిఖని నుండి హైదరాబాద్ కు వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది, అతి వేగమే ప్రమాదానికి గల కారణమని పోలీసులు తెలిపారు.వేగంగా వచ్చిన కారు లారీని ఢీకొట్టడం వల్ల ముందు సీట్లో ఉన్న ఇద్దరు స్పాట్ లోనే మరణించారని పోలీసులు తెలిపారు. సమాచారం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహా యక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# త్వరలోనే హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు

### ఫిర్యాదులన్నింటినీ క్షుణ్ణంగా విచారిస్తున్నాం

### రాజగోపాల్ నగర్‌లే అవుట్ సమస్యను పరిష్కరిస్తాం

### హైడ్రా కమీషనర్ ఏవీ రంగనాథ్

### అమీన్‌పూర్ పరిధిలో పలు లే అవుట్లను పరిశీలించిన హైడ్రా టీమ్

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 7 సిరి న్యూస్ః**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజగోపాల్ నగర్ లే అవుట్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హైడ్రా కమీషనర్ రంగనాథ్ తెలిపారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని, పారదర్శక విచారణ చేసి అసలైన లబ్ధిదారులు ఎవరన్నదీ తేలుస్తామన్నారు. శుక్రవారం అమీన్‌పూర్‌లోని ఐలాపూర్, వెంకటరమణ కాలనీలను హైడ్రా కమీషనర్ రంగనాథ్, ఇతర అధికారులు పరిశీలించారు. తమ ప్లాట్లు కబ్జా అయ్యాయంటూ ఇటీవల హైడ్రా ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో శుక్రవారం హైడ్రా టీమ్ స్థానికులతో సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ అమీన్‌పూర్ పరిధిలోని పలు లే అవుట్ల విషయంలో ఫిర్యాదులు




వచ్చాయని, వాటిపై పారదర్శక విచారణ చేసి సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములను కాపాడడం కోసమే ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందని, త్వరలోనే హైడ్రా పోలీస్ స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. హైడ్రాకు వచ్చిన ఫిర్యాదులన్నింటినీ తమ టీమ్ క్షుణ్ణంగా విచారిస్తుందని, అన్ని లీగల్ అంశాలపై కూడా లోతైన విచారణ జరుపుతామని చెప్పారు. ఎలాంటి అపోహలకు తావు లేకుండా సర్వే ఆఫ్ ఇండియా, ఏడీ సర్వేలు అందరి సమక్షంలోనే జరుగుతాయని అన్నారు. ఐలాపూర్ రాజగోపాల్ నగర్ విషయంలో కోర్టు ఉత్తర్వులను పరిశీలిస్తామని, అందరినీ పిలిపించి విచారణ చేస్తామని తెలిపారు.

**రంగనాథ్‌తో వాగ్వాదానికి దిగిన న్యాయవాది ముఖీం :**

రాజగోపాల్ నగర్ లే అవుట్ ఫిర్యాదులపై ఐలాపూర్ వచ్చిన హైడ్రా కమీషనర్ రంగనాథ్‌తో గ్రామస్తుడు, న్యాయవాది ముఖీం వాగ్వాదానికి దిగారు. వివాదాస్పద భూములపై ఎప్పటి నుండో సుప్రీంకోర్టులో కేసులు నడుస్తున్నాయని, కోర్టు పరిధిలో ఉన్న సమస్యపై ఎలా విచారణకు వస్తారని ప్రశ్నించారు. గ్రామస్తుల తరుపున చాలా ఏళ్లుగా న్యాయస్థానంలో పోరాడుతున్నానని, ఇటీవల హైడ్రా వేధింపులు ఎక్కువయ్యాయని మండిపడ్డారు. బాధితుల సమస్యలు వినడానికి మాత్రమే వచ్చామని మీ వివరణ కూడా తీసుకుంటామని రంగనాథ్ వారికి సర్ది చెప్పారు. ఈ సందర్భంగా న్యాయవాది ముఖీం మాట్లాడుతూ కోర్టులో కేసు నడుస్తుందని చెప్పినా హైడ్రా నోటీసులతో ఇచ్చి ఇబ్బందులకు గురి చేస్తోందని వాపోయారు. చట్టంపై నమ్మకం ఉందని, న్యాయం పోరాటం చేసి గ్రామస్తులకు భూములు దక్కేలా చూస్తానని పేర్కొన్నారు. హైడ్రా, పోలీసుల తీరుపై కోర్టును ఆశ్రయిస్తానని తెలిపారు.

## పల్లె పోరుకు ?

# సన్నద్ధం..!

### పరిషత్ ఎన్నికలకు మొదలైన కసరత్తు

### ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,648 పంచాయతీలు, 14,340 వార్డులు

### పంచాయతీలకు చేరుకున్నఎన్నికల సామాగ్రి

### రిజర్వేషన్లపై ఆశావాహుల్లో ఉత్కంఠ

### ముందుగా పరిషత్ ఎన్నికలా..? పంచాయతీ ఎన్నికలా ?



**(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్)**

ఉమ్మడి మెదక్ జిల్లాలో పంచాయతీ ఎన్నికల వేడి రోజురోజుకు వేడెక్కుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీ రిజర్వేషన్లు పదేళ్ళ పాటు అమలయ్యేలా 2019లో పంచాయతీరాజ్ చట్టం తీసుకువచ్చింది. ఈ రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలకు వెళ్ళాల్సి ఉంది. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లు మారుస్తుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. గత ఎన్నికల్లో ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7 శాతం, బీసీలకు 28 శాతం రిజర్వేషన్లు కల్పించారు. అందులో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేశారు. గత ఎన్నికల్లో బీసీల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో బీసీ గణన చేపట్టి అందుకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ వచ్చింది. ఈసారి ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావహుల్లో రిజర్వేషన్ల ఖరారుపై ఉత్కంఠ నెలకొంది.

**బీసీ రిజర్వేషన్లపై ఆశలు...**

స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లపై కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. బీసీల రిజర్వేషన్లు కేటాయించేందుకు కీలకంగా మారిన సామాజిక, ఆర్థిక సర్వే నివేదికలోని ముఖ్యాంశాలను ప్రభుత్వం ఆదివారం విడుదల చేసింది. తద్వారా బీసీ జనాభా లెక్కలు సైతం తేల్చినట్లయింది. వార్డులు, గ్రామాలు, మండలాలు, జిల్లాలు, పట్టణ స్థానిక సంస్థల వారీగా బీసీ జనాభా ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వనుంది. ప్రభుత్వ నిర్ణయంపై రిజర్వేషన్లు ఆధారపడి ఉన్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**ఉమ్మడి జిల్లాలో ఇలా...**

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,648 గ్రామ పంచాయతీలు, 14,340 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం ఓటర్లు 22,78,129 మంది ఉన్నారు. ఇందులో పురుషులు 11,50,987 మంది, మహిళలు 12,15,813 మంది ఉన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు.

**గుర్తులు ఇలా...**

సర్పంచి, వార్డు సభ్యులకు వేర్వేరుగా బ్యాలెట్ పత్రాలు ఉంటాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తులను ప్రకటించింది. సర్పంచి అభ్యర్థులకు గులాబీ రంగు, వార్డు సభ్యులకు తెలుపు రంగు బ్యాలెట్ పత్రాలను సిద్ధం చేస్తున్నారు. సర్పంచి అభ్యర్థులకు ఉంగరం, కత్తెర, ఫుట్‌బాల్, బ్యాట్, బ్యాట్స్‌మెన్, స్టంప్స్, లేడీస్ పర్స్, టీవీ రిమోట్, టూత్ పేస్టు, చెత్త డబ్బా, బెండకాయ, కొబ్బరిచెట్టు, వజ్రం, నల్ల బోర్డు, బకెట్, డోర్ హ్యాండిల్, చేతికర్ర, మంచం, బిస్కెట్, వేణువు, జల్లెడ, పలక, టేబుల్, బ్యాటరీ లైట్, బ్రష్, పడవ, చైన్, చెప్పులు, గాలిబుడగ గుర్తులను ప్రకటించారు. వార్డు సభ్యులకు పొయ్యి, స్టూల్, బీరువా, గ్యాస్ సిలిండర్, గౌను, ఈల, కుండ, మూకుడు, డిష్ యాంటీనా, ఐస్‌క్రీమ్, గాజు, గ్లాస్, పోస్ట్ డబ్బా, కవర్, హాకీ స్టిక్, కర్రబంతి, విద్యుత్తు స్తంభం, షటిల్ వంటి గుర్తులను కేటాయించనున్నట్లు ప్రకటించారు. కాగా ఇప్పటికే గ్రామ పంచాయతీలకు ఎన్నికల సామాగ్రిని తరలించినట్లు అధికారులు చెబుతున్నారు.





# హాస్టల్లో నిద్ర చేయడంతో విప్లవాత్మక మార్పులు

- నూతన మెనూ పగడ్బందీగా అమలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- గిరిజన గురుకులంలో రాత్రి బస

**నర్సాపూర్, ఫిబ్రవరి 7(సిరి న్యూస్):**

మెరుగైన విద్యా బోధన, సరైన వసతులు, సౌకర్యాలు విద్యార్థులకు అందిస్తున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం నర్సాపూర్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకులంలో కలెక్టర్ రాత్రి బస చేశారు. అంతకుముందు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలు, వంటగది, స్టోర్ రూమ్, భోజనం తయారీ చేసే విధానాన్ని పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అక్కడే భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకులంలో 540 విద్యార్థులు వసతి పొందుతున్నారని, జిల్లాలో హాస్టల్లోని భోజన నాణ్యత మెరుగైందని, విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేవని ఆయన తెలిపారు. ప్రస్తుతం 105 హాస్టల్లో మెరుగైన వసతులు ఉండేలా జిల్లా అధికారులు అంతా పని చేశారని, జిల్లా స్థాయిలో అయ్యే వసతుల ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, త్వరలో పరీక్షలు ఉన్నందున విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు పని చేస్తున్నామని తెలిపారు. విద్యలో అత్యంత వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఇటు ఉపాధ్యాయులకు విద్యా బోధనపై అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రులతో మాట్లాడి జిల్లాలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తహసిల్దార్, శ్రీనివాస్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆందోళనలు చేస్తున్నా ఆగని పనులు

**ప్రజలకు శాపంగా మారిన డంపింగ్ యార్డు**
**ప్రమాదకరంగా పంటల సాగు**
**మూడవరోజు నల్లవల్లిలో ఆందోళన**
**కొనసాగుతున్న పోలీస్ పహారా**

**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 7(సిరిన్యూస్):**

పచ్చని చెట్ల మధ్య హాల్లాదకరమైన వాతావరణంలో ఉండే గ్రామాలు ఒక్కసారిగా కలుషిత వాతావరణంలో మారుతున్నాయి. గుమ్మడిదల మండలంలోని ప్యారా నగర్ నల్లవల్లి కొత్తపల్లి మంబాపూర్ గుమ్మడిదల గ్రామాలకు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో దుర్గంధ పూరితమైన వాసన రావడంతో ఇబ్బందులు ఏర్పడే పరిస్థితులు ఉన్నాయి ఒక వైపు కలుషితమైన పరిశ్రమను ఏర్పాటు చేయడంతో వాయు కాలుష్యముతో ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు అయినప్పటికీ అందులో ఈ కలుషిత వ్యర్థ పదార్థాలను తీసుకోవచ్చి డంపింగ్ యార్డ్ లో వేయడం మూలంగా ఇక్కడ ప్రజల ఆరోగ్యం ఆందోళనకరంగా మారే అవకాశాలు ఉన్నాయి అయినా ప్రజలు ఆందోళన చేస్తున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదు.

**పచ్చని చెట్ల మధ్య ఉండే గ్రామం..**

పచ్చని చెట్లు పంట పొలాల మధ్య ఉండే ప్యారా నగర్ నల్లవల్లి కొత్తపల్లి గ్రామాలు డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో కలుషిత వ్యర్థ పదార్థాల మధ్య కూరుకుపోయిన పరిస్థితి ఏర్పడుతుంది. డంపు యాడ్ చుట్టుపక్కల ఉండే వ్యవసాయ పంట పొలాల్లో పనులు చేసుకోలేని పరిస్థితి ఎదురవుతుందని రైతులు వాపోతున్నారు. డంప్ యాడ్ నుంచి వచ్చే దుర్వాసనతో పాటు పొగ నిండిపోతుందని ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ ఏర్పాటు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రతినిత్యం ఈ ప్రాంతం నుండి మార్కెట్ కు పలు రకాల కూరగాయలు సాగు చేసి పంపించడం జరుగుతుంది. పంట సాగు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నల్లవల్లిలో గ్రామస్తుల ఆందోళన..**

డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నల్లవల్లి గ్రామంలో మూడోరోజు గ్రామస్తులు ముకుమ్మడిగా ఆందోళనకు దిగినారు చిన్న పెద్ద అను తేడా లేకుండా అందరూ ఆందోళన కార్యక్రమంలో పాల్గొంటున్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు జరిగితే మా బతుకులు ప్రశ్నార్థకంగా మారుతాయని గ్రామస్తులు వాపోతున్నారు.

**కొనసాగుతున్న పోలీస్ పహారా..**

గత మూడు రోజులుగా పోలీస్ పహారా కొనసాగుతూనే ఉంది గుమ్మడిదల మంబాపూర్ నల్లవల్లి బస్టాండ్ తో పాటు డంపింగ్ యార్డ్ కు పోయే దారిలో పోలీస్ పహారా ఏర్పాటు చేశారు. ఈ చిన్న సంఘటన జరిగిన అక్కడికి పోలీసులు చేరుకుంటున్నారు. నల్లవల్లి గ్రామంలో పోలీసులు తిరగడం వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నామని వాపోయారు.

**ఆందోళన చేస్తున్నా ఆగని పనులు..**

ప్రాణాలు తీసే ఈ డంపింగ్ యార్డ్ వద్దు బాబోయ్ వద్దు అంటూ గుమ్మడిదల మండల ప్రజలు ముక్తకంఠంతో ఆందోళన చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి చలనం కనిపించడం లేదు. మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న డంపింగ్ యార్డ్ పనులు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి.

**ఎయిర్ ఫోర్స్ అధికారులకు వినతి..**

డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల చుట్టుపక్కల ఉన్న పంట పొలాలకు పక్షులకు ఆరోగ్యపరంగా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని గుమ్మడిదల రైతు సంఘం అధ్యక్షులు అమ్మగారి సదానంద రెడ్డి రైతులతో ఎయిర్ ఫోర్స్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు జరుగుతే ఈ ప్రాంతానికి పలు రకాల పక్షులు రావడం వల్ల ఫ్లయింగ్ అయ్యే ఎయిర్ క్రాఫ్ట్ కు ఇబ్బందులు ఎదురవుతాయని వారు వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ ఎక్కడ ?









**సంగారెడ్డి శివారులో భారీగా చెట్ల నరికివేత**
**జోరుగా ఇటుక బట్టీలు..**
**అక్రమ ఇసుక రవాణా వ్యాపారం**
**చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు..**
**రాజకీయ నాయకుల అండదండలు**

**సంగారెడ్డి, ఫిబ్రవరి 7(సిరి న్యూస్) :**

సంగారెడ్డి పట్టణ శివారు ప్రాంతంలో, కుల్పాగూర్ గ్రామపంచాయతీ హనుమాన్ నగర్ పరిధిలో ఇటుక బట్టీల కోసం ఎవరి అనుమతి లేకుండా చెట్లను ఇష్టానుసారంగా కొట్టివేస్తూ వ్యాపారం చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు మాత్రం చెట్లను నరికివేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెబుతున్నా ప్రభుత్వ అధికారుల్లో మాత్రం ఇప్పటికీ చలనం లేదు. రెవెన్యూ యంత్రాంగం, ఇరిగేషన్ శాఖ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం గమనార్హం. సంగారెడ్డి కేంద్ర పట్టణానికి, నాలుగు కిలోమీటర్ల దూరంలోనే ఇంత జరుగుతున్న కూడా అధికారులు స్పందించకపోవడం వల్ల అనుమానాలకు తావిస్తోంది. పంచాయతీ కార్యదర్శులు సైతం చేతులెత్తేస్తున్నారు. ఇటుక బట్టీల వ్యాపారం చేస్తున్న వారికి బడా రాజకీయ నాయకుల హస్తం ఉన్నట్టుగా గ్రామస్తులు తెలుపుతున్నారు. వారికి భయపడి, పంచాయతీ సెక్రటరీలు కూడా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. గతంలో కూడా కుల్పగుర్ గ్రామపంచాయతీ పరిధిలో ఐదు ట్రాక్టర్లను ఫారెస్ట్ అధికారులు పట్టుకోగా మళ్లీ రెండు రోజుల క్రితం చెట్లను నరికి వేస్తున్నారు. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. మరోవైపు ప్రభుత్వం పర్యావరణాన్ని రక్షించాలని ప్రతిరోజు చెబుతున్నప్పటికీ పర్యవేక్షించడంలో నిర్లక్ష్యం వహించడానికి ఈ సంఘటనే సాక్ష్యంగా చెప్పుకోవచ్చు. హనుమాన్ నగర్ కు సంబంధించి ప్రధాన రహదారి పక్కనే ఉన్నటువంటి బట్టీలను కూడా పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇటుక బట్టీలను తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. పైగా బెదిరింపులకు దిగుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో పర్యావరణమే కాకుండా దాడులకు దిగే ప్రమాదం కూడా ఉందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



# నేటి రాశి ఫలాలు

**మేషరాశి..**

నిరంతరం సమయస్ఫూర్తి, అర్థంచేసుకోవడం లతో కూడిన ఓర్పును మీరు వహిస్తే, మీకు విజయం ఖచ్చితంగా స్వంతమవుతుంది. ఈరోజు మీతోబుట్టువులలో ఒకరు మీదగ్గర ధనాన్ని అప్పుగా స్వీకరిస్తారు.మీరు వారికోరికను నెరవేరుస్తారు.కానీ ఇది మీయొక్క ఆర్థికపరిస్థితిని దెబ్బతీస్తుంది. మీకుగల ప్రయోజనకరమైన శక్తిని సానుకూలమైన ఆలోచనలతో మాటలలో సలహాలు సంప్రదింపులతో, నింపండి. ఇవి మీకుటుంబానికి పనికిరాగలవు. ఓటమి ఈరోజు మీవెనుకనే ఉంటుంది, కనుక వాటినుండి పాఠాలు నేర్చుకొవాలి. మీరు శరీరాన్ని ఉత్తేజంగా,దృఢంగా ఉంచుకోడానికి రూపకల్పనలు చేస్తారు,కానీ మిగినలరోజులలాగే మీరు వాటిని అమలుపరచటంలో విఫలము చెందుతారు. ఎక్కువ ఖర్చు చేసినందుకు ఈ రోజు మీ జీవిత భాగస్వామితో మీకు గొడవ కావచ్చు. పాఠశాలలో మీరు మీయొక్క సీనియర్లతో గొడవపడతారు,ఇదిమీకు మంచిదికాదు.కావున మీరు మీకోపాన్ని నియంత్రించుకోవటము మంచిది.

లక్కీ సంఖ్య: 5

**వృషభ రాశి..**

మీ వృత్తిలో మీ నైపుణ్యం పరీక్షించబడుతుంది. మీరు మంచి ఫలితాలను ఇవ్వడం కోసం, ఏకాగ్రతతో మీ పరిశ్రమను కొనసాగించాలి. ఈరోజు ఇంటికి సంబంధించిన చిన్నచిన్న వస్తువులమీద ఖర్చుచేస్తారు.ఇది మీయొక్క ఒత్తిడిని తగ్గిస్తుంది. మీకు స్నేహితులతో గడపడానికి సమయం లభించించుతుంది, డ్రైవింగ్ చేసేటప్పుడు, అదనంగా జాగ్రత్తలు తీసుకొండి. పవిత్రమైన, స్వచ్ఛమైన ప్రేమము అనుభవంలోకి తెచ్చుకొండి. మీరు ఎప్పుడూ వినాలి అనుకున్నట్లుగా నే జనులు మిమ్మల్ని ప్రశంసిస్తారు. మనస్పర్థలన్నింటినీ పక్కన పెట్టి మీ భాగస్వామి వచ్చి మీ ఒళ్లో వాలితే జీవితం నిజంగా ఎక్సైటింగ్ గా మారనుంది. మీరు మీతమ్ముడితో కలిసిబయటకువెళ్లి ఆనందంగా గడుపుతారు.ఇదిమీయొక్క సంబంధాన్ని మరింత దృఢపరుస్తుంది.

లక్కీ సంఖ్య: 4

**మిథునరాశి..**

అపరిమితమైన శక్తి, మరియు కుతూహలం మీకు లభించడంతో, మీకు అందివచ్చిన ప్రతిఅవకాశాన్ని ప్రయోజనకరంగా మలచుకుంటారు. దీర్ఘ కాలిక పెట్టుబడులను తప్పించుకొండి, అలాగ బయటకు వెళ్ళండి, మీ ఆత్మీయ మిత్రునితో కాసేపు సంతోషంగా గడపండి. మీపై బలమైన శక్తులు మీకు వ్యతిరేకంగా పనిచేసేలాగ చూసి, మీకెవరో హాని చెయ్యలని ప్రయత్నిస్తారు- మీరు చర్య కు ప్రతిచర్య చెయ్యకుండా ఉండాలి, లేదా అది ఘర్షణలకు దారితీస్తుంది- ఒకవేళ మీరు చెల్లుకి చెల్లు చెయ్యదలచుకున్నాకూడా అది హుందాగా ఉండాలి. క్యుపిడ్స్ అంతులేని ప్రేమతో మీవైపు దూసుకొస్తున్నాయి. మీరు చేయాల్సిందల్లా మీ చుట్టుపక్కల ఏం జరుగుతున్న వాటిని గురించిన ఎరుకతో ఉండటమే! ఈరాశికి చెందినవారు వారియొక్క ఖాళీసమయములో ఈరోజు కొన్ని సృజనాత్మక పనులకు శ్రీకారం చుడతారు. మీ జీవిత భాగస్వామి మైమరింపించేలా మారినప్పుడు జీవితం నిజంగా అద్భుతంగా తోస్తుంది. దాన్ని మీరు ఈ రోజు అనుభూతి చెందనున్నారు. చల్లనినీరు త్రాగటంవలన మీరు అనారోగ్యానికి గురిఅవుతారు.

లక్కీ సంఖ్య: 2

**కర్కాటక రాశి..**

ఈ మధ్యనే మీరు నిస్పృహకు గురి అవుతుంటే- మీరు గుర్తుంచుకోవలసినదేమంటే, సరియైన దిశగా చర్యలు ఆలోచనలు ఉంటే, అది ఈరోజునఎంతో హాయిని రిలీఫ్ ని ఇస్తుంది. మీరు ఎక్కడ,ఎలా ,ఎంత ఖర్చుపెడుతున్నారో తెలుసుకుని,దానికి తగట్టుగా వ్యహరించాలి లేనిచో భవిష్యత్తులో తిరిగి ఆ విషయాలకే ఖర్చుచేయవలసి ఉంటుంది. సోషల్ ఫంక్షన్లకు హాజరయ్యే అవకాశాలున్నాయి. అవి మిమ్మలని బాగా పరపతిగల వ్యక్తులను దగ్గర చేయవచ్చును. మిప్రియమైనవారు మిమ్ములను కొన్నివిషయాలు అడుగుతారు.కానీ మిరువారి కోర్కెలను తీర్చలేరు.దీనివలన మీప్రియమైనవారు విచారానికి లోనవుతారు. ఈరోజు మీకు బోలెడు మంచి ఆలోచనలతో ఉంటారు. మీరు ఎంచుకున్న కార్యక్రమాలు, మీ అంచనాకు మించి, లబ్దిని చేకురుస్తాయి మీ జీవిత భాగస్వామి ఈ రోజు మీకు తనలోని ఏంజెలిక్ కోణాన్ని చవిచూపుతారు. ఇతరులకుఅప్పగించే పనియొక్క పూర్తిసమాచారము మీదగ్గర ఉండాలి.

లక్కీ సంఖ్య: 6

**సింహరాశి..**

వ్యాయామాల ద్వారా మీ బరువును నియంత్రించుకో వచ్చును. ఆర్థిక నిధులు అకస్మాత్తుగా వచ్చిపడడంతో, మీ బిల్లులు, తక్షణ ఖర్చులు గడిచిపోతాయి. మీరు నమ్మిన ఒకరు మీకు పూర్తి నిజాన్ని చెప్పరు.- ఎదుటివారిని ఒప్పుకునేలాచేయగల మీ నేర్పు ఈ రానున్న సమస్యలను పరిష్కరించుకోవడంలో ఉపకరిస్తుంది. ఆనందాన్నిచ్చే క్రొత్త బంధుత్వాలకోసం ఎదురుచూడండి.ఈరాశికి చెందిన విద్యార్థులు ఈరోజు చదువుపట్ల శ్రద్ధచూపించటం కఠినము అవుతుంది.స్నేహితులతోకలిసి మీవిలువైన సమయాన్ని వృధాచేస్తారు. మీ జీవిత భాగస్వామి ఈ రోజు మీకు తనలోని ఏంజెలిక్ కోణాన్ని చవిచూపుతారు. మీరు వివాహితులుఅయితే, మీపిల్లలమీద అభియోగాలను వింటారు.ఇదిమీకు విచారాన్నికలిగిస్తుంది.

లక్కీ సంఖ్య: 4

**కన్యారాశి..**

మీ బాల్య దశ గుర్తుకు వచ్చిన సందర్భంలో మీరు ఆడుకోవడం ఆనందించడం మూడ్ లోకి వస్తారు. ఈరోజులు,ఈరాశిలోఉన్ననిరుద్యోగులకు ఉద్యోగాలులభిస్తాయి,వారియొక్క ఆర్థికస్థితి కుదుటపడుతుంది. వంటయింటికి కోసం ముఖ్యమైన వాటిని కొనుగోలు చేసేపని, మిమ్మల్ని సాయంత్రం అంతా బిజీగా ఉంచుతుంది. మీ చీకటినిండిన జీవితం మీ శ్రీమతికి టెన్షన్లను కలిగించవచ్చును. ఈరోజు మీరు ఖాళి సమయంలో ఇప్పటివరకు పూర్తిచేయని పనులను పూర్తిచేయడానికి ప్రయత్నిస్తారు. ఈ రోజు మీ జీవిత భాగస్వామి విషయమై వైవాహిక జీవితంలో మీరు క్లిష్ట పరిస్థితిని ఎదుర్కోవచ్చు. కుటుంబంలోనివారు మంచి రుచికరమైన ఆహారపదార్థాలు చేయుటద్వారా మీరు వాటియొక్క ప్రాముఖ్యతను తెలుసుకుంటారు.

లక్కీ సంఖ్య: 3

**తులారాశి..**

ఇంటి వ్యవహారాలు మిమ్మల్ని ఆతృతకు గురి చేస్తాయి. ఉద్యోగస్తులు ఒకస్థిరమైన మొత్తాన్ని పొందాలనుకుంటారు,కానీ ఇదివరకుపెట్టిన అనవసరపు ఖర్చులవలన మీరు వాటిని పొందలేరు. పిల్లలు తమవిజయాలతో మిమ్మల్ని, గర్వపడేలాగ, తలెత్తుకునేలా చేస్తారు. గతంలో మీకు ప్రియమైన వారితోగల అభిప్రాయ భేదాలను మన్నించడం ద్వారా, మీ జీవితాన్ని అర్థవంతం చేసుకుంటారు. కొన్ని అనివార్య కారణములవలన మీరు ఆఫీసునుండి తొందరగా వెళ్ళిపోతారు.దీనిని మీకు అనుకూలంగా మార్చుకుని కుటుంబంతో కలసి పిక్నిక్కి లేదా అలసరదాగా బయటకు వెళతారు. వైవాహిక జీవితమంటే మొత్తం సర్దుబాట్లమయమేనని మీరు అనుకుంటున్నారా? అదే గనక నిజమైతే, పెళ్లనేది మీ జీవితంలో జరిగిన అత్యుత్తమ ఘటన అని ఈ రోజు మీకు తెలిసిరానుంది. టీవీ చూడటాన్ని మీరు ఎక్కువ ఇష్టపడతారు.కానీ మీయొక్క కళ్ళపై కూడా శ్రద్ధ అవసరం.

లక్కీ సంఖ్య: 5

**వృశ్చికరాశి..**

మీ చుట్టుప్రక్కల ఉన్నవారుమీకు సహాయం చెయ్యడంతో, మీకు సంతోషం కలుగుతుంది. మీకు తెలిసిన వారిద్వారా, క్రొత్త ఆదాయ మార్గాలు పుట్టుకొస్తాయి. స్నేహితులు, బంధువులు, మీకు ఫేవర్లు చేస్తూ అనుకూలంగా ఉంటారు. మీరు వారి సాన్నిధ్యంలో చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రేమకి ఉన్న శక్తి మీకు ప్రేమించడానికి ఒక కారణం చూపుతుంది. మీరు ఈరోజు ఎవరికిచెప్పకుండా ఒంటరిగా గడపటానికి ఇంటినుండి బయటకువెళ్తారు.మీరు ఒంటరిగా వెళ్లినప్పటికీ కొన్నివేల ఆలోచనలు మీమెదడును తొలిచివేస్తాయి. పెళ్లిపై సోషల్ మీడియాలో ఎన్నో జోకులు మిమ్మల్ని పలకరిస్తూ ఉన్నాయి కదా. కానీ వైవాహిక జీవితానికి సంబంధించిన పలు అద్భుతమైన వాస్తవాలు మీ కళ్లముందుకు వచ్చి నిలబడతాయి ఇవాళ. వాటిని చూసి ఆశ్చర్యానికి లోనవడం మీ వంతవుతుంది! ప్రేమకంటే గొప్పదైన భావము ఇంకోటిలేదు.కావున, మీరు మిప్రియమైంవారికి మీదనమ్మకము పెరగడానికి మీయొక్క ప్రేమ మరోమెట్టు ఎక్కడానికి వెలుపడేలా చెప్పండి.

లక్కీ సంఖ్య: 6

**ధనుస్సురాశి..**

ఈరోజు,మీయొక్క ఆరోగ్యము బాగుంటుంది.అందువలన మీరు మీస్నేహితులతో ఆడుకోవాలని చూస్తారు. ఇతరులయొక్క సహాయసహకారాలు లేకుండా మీరు ఈరోజు ధనార్జన చేయగలరు. మీకుటుంబంతో కలిసి ఒక చక్కని క్యాండిల్ లైట్ డిన్నర్ చేస్తూ చక్కగా ఆనందించండి, ప్రత్యేకమయిన రోజుగా చేసుకొండి. ఈరోజు మీ విలువైన కానుకలు/ బహుమతులు వంటివి ఏవీ పనిచేయక రొమాన్స్- సఫర్ అవుతుంది. మీరూపురేఖలను, కనబడే తీరును మెరుగు పరుచుకోవడానికి, శక్తివంతమైన క్లైంట్లను ఆకర్షించడానికి తగిన మార్పులు చేసుకొండి. ఖర్చులు ఈ రోజు మీ జీవిత భాగస్వామితో మీ బంధాన్ని పాడుచేయవచ్చు. ఈరోజు మీ మనస్సు ఆధ్యాత్మిక విషయాలమీద మక్కువ చూపుతుంది.ఇది మీయొక్క మానసికప్రశాంతతకు కారణము అవుతుంది.

లక్కీ సంఖ్య: 4

**మకరరాశి..**

మీ విచారాన్ని తరిమెయ్యండి- అది మిమ్మల్ని ఆవరించి, మీ అభివృద్ధికి అడ్డుపడుతున్నది. దగ్గరిబంధువుల ఇంటికివెళ్ళటంవలన మీకు ఆర్థికసమస్యలు పెరుగుతాయి. కూతురి అనారోగ్యం మిమ్మల్ని, మీ మూడ్ ని క్రుంగదీస్తుంది. ఆమె తన అనారోగ్యాన్ని అధిగమించేలాగ హుషారు పొందేలాగ మీప్రేమను అందించండి. ప్రేమకి ఉన్న శక్తి ఏమంటే, శక్తిని పునర్జీవింపచేయడంలో అమోఘమైనది. మీరు ఈరోజు ప్రేమలో పడడం అపవిత్రులను చేయగలదు. జాగ్రత్త. మీరు మీయొక్క సమయమును ఎక్కువగా స్నేహితులతో గడపటం అవసరముఅని భావిస్తే మీరు తప్పుగా ఆలోచిస్తునట్లే.ఇలా చేస్తునట్లులుఅయితే మీరు మున్ముందు అనేక సమస్యలు ఎదురుకొనవలసి ఉంటుంది. మీ బెటర్ హాఫ్ ను తరచూ సర్ ప్రైజ్ చేస్తూ ఉండండి. లేదంటే తను తనకు ప్రాధాన్యమేమీ లేదని బాధపడవచ్చు. వారాంతంలో మీ స్మార్ట్‌ఫోన్ స్క్రీన్‌లో మీ యజమాని పేరు చూడటం - మంచి దృశ్యం కాదా? ఇంకా ఈసారి అలా ఉండవచ్చు.

లక్కీ సంఖ్య: 4

**కుంభరాశి..**

ఔట్ డోర్ క్రీడలు మిమ్మల్ని ఆకర్షిస్తాయి.- ధ్యానం మరియు యోగా మీకు ప్రయోజనకారులవుతాయి. ఈరోజు సోమవారం రాక మిమ్ములనుఅనేక ఆర్థికసమస్యల నుండి ఉపశమనము కలిగిస్తుంది. మీ మనసులో వత్తిడి కనుక ఉంటే దానిని మీ బంధువులకో, లేదా సన్నిహిత మిత్రులకో చెప్పెయ్యండి, అది మీ మనసులోని భారాన్ని తొలగిస్తుంది. ఈరోజు మీప్రేమకథ అనుకోని మలుపుతిరుగుతుంది. మీప్రియమైనవారు మీతో వివాహానికి సిద్ధపడి మీతో మాట్లాడతారు.మీరు నిర్ణయము తీసుకునేముందు అన్నిఆలోచించి నిర్ణయము తీసుకోవటం చెప్పదగిన సూచన. మీరు ఈరోజు మీయొక్క అన్నిపనులను పక్కనపెట్టి మీ జీవితభాగస్వాతో సమయముగడిపి వారిని ఆశ్చర్యపరుస్తారు. మీ జీవిత భాగస్వామి ఈ రోజు ఓ ఏంజెల్ మాదిరిగా మీ అవసరాలను మరింత ఎక్కువగా పట్టించుకుంటారు. మీరు ఈరోజు మీఅందానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు,ముఖ్యంగా కేసలాంకరణకు,వస్త్రధారణకు సమయము కేటాయిస్తారు. దీనితరువాత మీరు మీపట్ల సంతృప్తిని పొందుతారు.

లక్కీ సంఖ్య: 2

**మీనరాశి..**

మీలోని ఏహ్యతను నాశనం చెయ్యడానికి గాను సమరసభావనను, స్వభావాన్ని పెంపొందించుకొండి. ఎందుకంటే ఇది ప్రేమకంటె, మీశరీరానికి సరిపడేటంత శక్తివంతమైనది. కాకపోతే మంచికంటే చెడు త్వరగా గెలుస్తుంది అని గుర్తుంచుకొండి. మీ ఖర్చులను అదుపు చెయ్యండి. ఈ రోజు ఖర్చులలో మరీ విలాసాలకు ఎక్కువ ఖర్చుఅయిపోకుండా చూసుకొండి. మీ కుటుంబ జీవితానికి తగిన సమయాన్ని, ధ్యాసను కేటాయించండి. మీ కుటుంబ సభ్యులు, మీరు వారి గురించి జాగ్రత్త తీసుకుంటారని అనుకోనివ్వండి. వారితో చెప్పుకోదగినంత సమయాన్ని గడపండి. ఫిర్యాదు చెయ్యడానికి వారికి అవకాశమివ్వకండి. భగ్నప్రేమ మిమల్ని నిరాశకు గురిచేయదు. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి. ఆతరువాత మీరు జీవితంలో పశ్చాత్తప పడవలసి వస్తుంది ఈ రోజు మీ జీవిత భాగస్వామి మిమ్మల్ని కావాలనే గాయపరచవచ్చు. దాంతో కొంతకాలం దాకా మీరు అప్ సెట్ అవుతారు. ఈరోజు మీరు చాలా పనులుచేయాలి అనుకుంటారు,కానీ ముఖ్యమైన పనులను మీరు వాయిదావేస్తారు.రోజు పూర్తవకముందే మీరు ఒకనిర్ణయము తీసుకోండి,లేనిచో మీరు రోజుమొతాన్ని వృధాచేసామని బాధపడతారు.

లక్కీ సంఖ్య: 8



# కుల వివక్ష కొనసాగడం అమానుషం



- రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**సిద్ధిపేట, ఫిబ్రవరి 7 సిరి న్యూస్ :** స్వాతంత్ర్య పాలనలో కుల వివక్ష కొనసాగడం అమానుషమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.అర్.అంబేద్కర్ సతీమణి అమ్మ రమాబాయి 127వ జయంతిని సిద్దిపేట ఉపాధ్యాయ భవన్ లో సామాజిక, ప్రజా సంఘాల అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రమాబాయి చిత్ర పటానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్ళవుతున్న నేటికి దేశంలో కుల దురంహాకార హత్యలు జరగడం క్షమించరానిదన్నారు. నగరంలో దళితులకు ఇంటి అద్దె ఇవ్వకుండా ఇప్పటికీ కుల వివక్ష పాటిస్తున్నారన్నారు. అంబేద్కర్ రమాబాయి లు కొవ్వొత్తిలాగ కరిగిపోయి కోట్లాది మంది జీవితాల లో వెలుగులు నింపారన్నారు. తన పిల్లలు అనారోగ్యాలకు గురై మరణిస్తున్న కూడా తల్లి రమాబాయి అంబేద్కర్ చదువులకు డబ్బులు ఇచ్చి అంబేద్కర్ ను మహోన్నతంగా నిలబెట్టిన మహాత్యాగి రమాబాయి అని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ నేత ఆస లక్ష్మణ్, డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, కవి గాయకులు భీమ సేన, సామాజిక వేత్త పొచబోయిన శ్రీహరి యాదవ్, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్, మాలమహనాడు నాయకులు పోతుల మోహన్, ఆస బాబు, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటి పిహెచ్‌డి స్కాలర్ డాక్టర్ నర్సింలు, జర్నలిస్టు పోతరాజు శంకర్,రాజయ్య, ఎల్లయ్య, రాజు, రాధాకృష్ణ ,రాము తదితరులు పాల్గొన్నారు.

# కార్మికునికి ప్రమాదం జరిగినా పట్టించుకోరా..



**సంగారెడ్డి, ఫిబ్రవరి 7(సిరి న్యూస్):** మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పని చేస్తున్న మున్సిపల్ డ్రైవర్ కుమార్ కు అనుకోకుండా ప్రమాదవశాత్తు ప్రమాదం జరగడంతో కార్మికుడు నడవలేని పరిస్థితిలో ఉన్న మున్సిపల్ కార్మికునికి రోజు సీఐటీయూ ఆధ్వర్యంలో పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ , జిల్లా కేంద్రమైన సంగారెడ్డి గ్రేడ్ వన్ మున్సిపాలిటీలో అనేక సంవత్సరాల నుండి మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుడిగా సేవలందిస్తూ పనిచేస్తున్న తరుణంలో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కావడం జరిగిందని అన్నారు రాత్రిపూట ట్రాక్టర్ నడపడంతో నిద్ర సరిగా లేక ఉదయం మళ్లీ పిలిచి ట్రాక్టర్ నడపాలని అనడంతో సరిగా నిద్ర లేక పనిచేస్తున్న తరుణంలో కార్మికుడికి యాక్సిడెంట్ కావడం జరిగిందని అన్నారు ఇట్లా జరుగుతున్న మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు కార్మిక కుటుంబాన్ని పరామర్శించకపోవడం చాలా దారుణమని ఆయన అన్నారు కార్మికుడు మంచిగా ఉంటే పని చేయించుకుంటున్నారు తప్ప కార్మికుడికి ఏమైనా అయితే మాకు సంబంధం లేదు అని రీతిలో మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు మున్సిపల్ అధికారులే కార్మికులకు ఇలాంటి సమయంలో అండగా లేకపోవడం ఏంటని ఆయన అన్నారు మున్సిపల్ కార్మికులకు పని దగ్గర రక్షణ లేకపోతే ఎలా పని చేయాలో మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాలని అన్నారుఇప్పటికైనా సానుకూలంగా స్పందించి కార్మిక కుటుంబాలని ఆదుకోవాలన్నారు.

లేని పక్షంలో పోరాటం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు సురేందర్, లక్ష్మీనారాయణ యాదగిరి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య



**చేగుంట, ఫిబ్రవరి 7 సిరి న్యూస్:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బలపరిచిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య చేగుంట మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులను కలుసుకొని, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తానని, జీవో 317 సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని, అన్ని పాఠశాల ఒకే పని వేళలు ఉండాలని, పెండింగ్ డిఏ జిపిఎఫ్ లోనులు వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ కార్పొరేట్ హాస్పటల్లో హెల్త్ కార్డులు పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని,సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులందరికీ మినిమం పే స్కేల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్సు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవత్ సురేష్, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, దుబ్బాక నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ గోవింద్, తూప్రాన్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్, నర్సింగ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాకేష్,తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ కృష్ణమూర్తి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నాం



**ఆందోల్, ఫిబ్రవరి 7 సిరి న్యూస్:** ఎస్సీ 57 ఎంబిఎస్‌సి కులాల హక్కుల పోరాట సమితి ప్రతినిధులు ఎస్సీ వర్గీకరణ తీర్మానానికి కృషిచేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు హైదరాబాద్‌లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం మంత్రిని వారు కలిశారు. ఈసందర్భంగా మంత్రి 12 మెట్ల కిన్నెర ను వాయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ 57 ఎంబిఎస్‌సి కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశం, బత్తుల పాండు, ఉపాదే సనాదన్, కోల్పుల నవీన్, వెంకటేష్,పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి

## అభివృద్ధికి సహకరించాలి మునిసిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి



**ఐడిఏ బొల్లారం, ఫిబ్రవరి 7 సిరి న్యూస్ :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఐడిఏ బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్నులు, వ్యాపార లైసెన్సుల ఫీజులు సకాలంలో చెల్లించి బొల్లారం అభివృద్ధికి సహకరించవలసినదిగా మునిసిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఉన్న మొండిబకాయలపై 2019 యాక్ట్ అనుసరించి స్థిర చర ఆస్తులను మునిసిపల్ చట్ట ప్రకారంగా జప్తు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గమనించి సకాలంలో పన్నులు చెల్లించే విధంగా కృషి చేయాలని కోరారు.

# ఘనంగా రమాబాయి జయంతి



**సంగారెడ్డి, ఫిబ్రవరి 7 ( సిరి న్యూస్ ) :** రమాబాయి 127వ జయంతి సందర్భంగా కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి సుందరయ్య భవన్ లో రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ మాట్లాడుతూ.. దేశంలోని అణగారిన వర్గాల కొరకు తను తన జీవితాన్నే కాక తన పిల్లల జీవితాల్ని కూడా కోల్పోవాల్సి వచ్చిందని అన్నారు.కోట్లాది మంది బిడ్డల భవిత కోసం వెలివాడల నుండి ఈ దేశ తలరాతలను వ్రాసిన అంబేద్కర్ కి జీవిత భాగస్వామిగా, త్యాగశీలిగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అశోక్ అధ్యక్షతన జరిగింది సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజ్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దాస్, జిల్లా కమిటీ సభ్యులు దత్తు ప్రభు, శ్రీనివాస్, శ్రీకాంత్ రజక సంఘం నాయకులు హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ స్వాముల పడి పూజ



**నారాయణఖేడ్: ఫిబ్రవరి 7 (సిరి న్యూస్) :** మండలం పరిధిలోని నమ్లిమేట్, గ్రామంలో శుక్రవారం నాడు, శివ స్వాముల మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. పురోహితులు గురురాజశర్మ ఆధ్వర్యంలో శివలింగానికి రుద్రాభిషేకం, గణపతి పూజా, సహస్రనామావళి, శివ స్తోత్రం, శివార్చన, పుష్పాభిషేకం, హారతి, భజన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. వివిధ గ్రామాల నుండి భారీగా శివ స్వాములు పాల్గొన్నారు. శివనామ స్మరణ మార్మోగింది.



## రేపు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ




**ఐడిఏ బొల్లారం, ఫిబ్రవరి 7 సిరి న్యూస్:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఐడిఏ బొల్లారంలో ఈనెల 10 వ తేదీన జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని మెడికల్ ఆఫీసర్ రాజకుమారి అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తేదీ నాడు అన్ని పాఠశాలలలో నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని వీటిని విద్యార్థినీ విద్యార్థులు తెలిపారు. సంవత్సరము నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు వాడవచ్చని అదేవిధంగా వయోజనులు కూడా ఈ మాత్రలు వేసుకోవచ్చని ఆమె చెప్పారు. సమావేశానికి హాజరైన ఆశ వర్కర్లు, రిసోర్స్ పర్సన్ లు, మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్ ఓ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం




**శివంపేట్, ఫిబ్రవరి 7 (సిరి న్యూస్ ):** శివంపేట్ మండల్ టిక్యా దేవమ్మ గూడెం కు చెందిన నేనావత్ ఆంజనేయులు ప్రమాదవశాత్తూ ఆక్సిడెంట్ కావడంతో మృతి చెందిన ఆ కుటుంబాన్ని పరామర్శించిన సంఘ సేవకులు, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్‌గుప్తా, అలాగే వారి సొంత నిధులనుండి 10000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్, రాజేందర్ నాయక్, కోళ్ల ఫుల్ సింగ్, రాందాస్, గోపి, మాన్య, దీప్లా, తేజ, హనుమంతు, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# పంటకు చీరలే శ్రీరామరక్ష





**నారాయణఖేడ్ , ఫిబ్రవరి 7 (సిరి న్యూస్):** రైతుల బాధలు అంతా ఇంత కాదు. విత్తు నాటిన నుండి పంట చేతికి వచ్చే వరకు రైతు పడని పాట్లు ఉండవు తుర్కపల్లి, గ్రామానికి చెందిన రైతు భూమా గౌడ్, తన పంట పొలానికి హైదరాబాదు నుండి పాత చీరలు అమ్మే వాళ్ళ వద్ద పది రూపాయలకు ఒక చీరను తీసుకువచ్చి పందులు కోతుల, రక్షణ కోసం పంట చుట్టూ చీరలను కట్టాడు. మొలకబెత్తిన నుండి పంట కోసే వరకు జంతువులతో నానా తిప్పలు పడుతుంటారు. రైతులు ఓ పక్క అడవి పందులు, కోతులు, పిట్టలు వీటి నుండి కాపాడుకోవడం ఆ తరువాత చీడపీడల నుండి రక్షించుకోవడం ఇవన్నీ అయ్యేసరికి రైతుకు చివరకు పెట్టుబడే మిగులుతోందని రైతు భూమా గౌడ్ తెలిపారు.



## బీఆర్ఎస్ నాయకుడు గౌరీశంకర్ గౌడ్ మృతి



**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 7 సిరి న్యూస్ :** తెలంగాణ ఉద్యమ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొంతపల్లి గ్రామానికి చెందిన ఉప్పునూతల గౌరీ శంకర్ గౌడ్ అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. ఉమ్మడి జిన్నారం మండల పార్టీ అధ్యక్షునిగా రెండుసార్లు కొనసాగారు. బొంతపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా పరిశ్రమలకు కార్మిక నాయకుడిగా పని చేశారు. ఆయన మృతి పట్ల పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

## మెరుగైన చికిత్స కొరకు ఆర్థిక సాయం



**శివంపేట్, ఫిబ్రవరి 7 (సిరి న్యూస్ ) :** శివంపేట్ మండల్ రత్నాపూర్ గ్రామంలో కమ్మరి నాగరాజు , కడెం గారి క్రిష్ణ ప్రమాదవశాస్తూ యాక్సిడెంట్ లో కాలు ఫ్యాక్చర్ కావడంతో ఆ రెండు కుటుంబాలను పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వాఇరువురికి 10000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొగుల యాదగిరి, చేరివిరాల అశోక్, నాయిని వేమారెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్, చిక్కుడు బాలేష్, బొగ్గుల శ్రీనివాస్ ఉట్ల భాస్కర్, ఊట్ల శ్రీనివాస్, రమేష్ గౌడ్,బెస్త మల్లేష్, సిర్గ శేఖర్, కరణం రాజు, బొగ్గుల విజయ్, గంట రాములు, బొగ్గుల సత్తయ్య, సీతారాం తాండ గ్రామ శాఖ రాజేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కష్టజీవి.. మెకానిక్ నవాజ్








- **స్వశక్తితో పనిచేసుకుంటూ జీవిస్తున్న నవాజ్**
- **ప్రభుత్వ సహాయం లేకపోయినా బెంగపడలేదు..**
- **మెకానిక్ నేర్చుకుని తాను స్వతహాగా ఉపాధి పొందుతూ.. మరికొంత మందికి ఉపాధి బాట చూపుతున్న నవాజ్‌పై 'సిరి న్యూస్' ప్రత్యేక కథనం..**

**రామాయంపేట, ఫిబ్రవరి 7 (సిరి న్యూస్):** అతను ఓ సాదా సీదా పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి. కుటుంబ పరిస్థితుల కారణంగా కేవలం పదవ తరగతి మాత్రమే చదువుకున్నాడు. కాగా అప్పటి పరిస్థితుల్లో తాను చదువుకున్న చదువుకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఉద్యోగాలు, సహాయాలు లేకపోవడంతో బైక్ మెకానిక్ గా పనిలో చేరాడు. రామయంపేట పట్టణానికి చెందిన నవాజ్ అనే యువకుడు. 1997లో ఓ వ్యక్తి దగ్గర బైక్ మెకానిక్‌గా పనులు నేర్చుకున్నాడు. కొన్ని సంవత్సరాలు పనిచేసి తర్వాత చిన్న దుకాణం ఏర్పాటు చేసుకొని సొంతంగా పనిచేయడం ప్రారంభించడం జరిగింది. ఎవరు వస్తారు ఏదో సహాయం చేస్తారు అనే ఆలోచన లేకుండా స్వ శక్తిపై ఎదగాలనే సంకల్పంతో చిన్నపాటి దుకాణం ఏర్పాటు చేసి తనతో పాటు ఉద్యోగాలు రాక ఏదైనా పని చేయాలని తిరుగుతున్న వారికి మెకానిక్ గా ఎందరో యువకులను తయారుచేసి వారి కుటుంబ పోషణకు ఓ విధంగా ఉపయోగపడుతున్న వ్యక్తి. నేటి కాలంలో ప్రభుత్వంపైనే నిందలు వేస్తూ ఏ పని చేయక వృధాగా తిరుగుతున్న కొంతమంది యువతకు ఆయన ఆదర్శం.

తాను మెకానిక్‌గా పని చేసుకుంటూ ఉన్నదానితో కుటుంబాన్ని పోషిస్తూ ఉన్నానని అన్నారు. ప్రభు త్వం సహాయం అందిస్తే, కార్పొరేషన్ రుణాలు ఇచ్చిన తన దుకాణాన్ని మరింత పెద్దది గా తయారుచేసి తన దగ్గరకు వచ్చే ఉత్సా హం ఉన్న యువకులకు పని నేర్పి నలుగు రికి ఉపయోగపడతానని నవాజ్ అంటున్నారు.

# డబుల్ బెడ్రూమ్‌లకు త్వరలో వసతులు కల్పిస్తాం



- సమీక్షా సమావేశంలో కలెక్టర్ క్రాంతి వల్లూరి

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 7 సిరి న్యూస్:** పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్రూమ్‌లకు త్వరలోనే అన్ని రకాల వసతులను కల్పిస్తాం అని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి హామీ ఇచ్చారు. శుక్రవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్ డబుల్ బెడ్రూమ్‌ల వద్ద వివిధ శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. అక్కడ నివాసాలు ఉంటున్న వారి సమస్యలు, వారికి అందిచాల్సిన సౌకర్యాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ కొల్లూర్ డబుల్ బెడ్రూమ్‌లు ప్రైమ్ లొకేషన్‌లో ఉన్నాయని ఇక్కడ ఇంకో 30 వేల జనాభా నివసించేందుకు అవకాశం ఉందన్నారు. కొత్త ఏర్పాటైన నగరాలకు తీసి పోకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. ప్రైమరీ స్కూల్, అంగన్ వాడీ, డ్రైనేజీ, తాగునీరు, లిఫ్ట్, టెలీ కమ్యూనికేషన్, రేషన్ షాపు, బస్ సౌకర్యం, పోలీస్ సెక్యూరిటీ తదితర వసతులను కల్పించాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే 7 వేల 258 కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నాయని, మిగతా ఇండ్లను కూడా త్వరలోనే లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. పిల్లలకు ప్రాథమిక విద్య అనేది చాలా కీలకమైందని, చదువుకునే చిన్నారుల సంఖ్యకు అనుగుణంగా స్కూల్ ఏర్పాటు చేయాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాల కోసం ఏఎన్ఎంలను నియమించి, హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారలకు సూచించారు. రెండు నెలల్లో అన్ని రకాల వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని డబుల్ బెడ్రూమ్ నివాసితులకు ఆమె హామీ ఇచ్చారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, శాఖల మధ్య సంబంధాలు సజావుగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందిచగలరని అన్నారు. ఆర్డీఓ రవీందర్ రెడ్డి, డీఈఓ వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ లలిత కుమారి, తహసీల్దార్ సంగ్రామ్ రెడ్డి, జీహెచ్ఎంసీ, మున్సిపల్, హెచ్ఎండీఏ అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురేద్దాం



**వెల్దుర్తి , ఫిబ్రవరి 7, సిరి న్యూస్ :** వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ఎండగడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ జెండా ఎగర వేద్దామని వెల్దుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కోదండ కృష్ణ గౌడ్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వెల్దుర్తి మండల ప్రజలు కాంగ్రెస్ మోసపురిత వాగ్దానాలకు బలయ్యి వెనుకపడి వ్యవసాయంను కష్టాలపాలు చేసుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాగానే తెరాస అధికారంలోకి రాగానే మన ఉమ్మడి వెల్దుర్తి మండలంలో హల్దీ వాగుపైన 10 చెక్ డ్యాములు నిర్మించుకున్నాం. తూప్రాన్ నుండి నర్సాపూర్ వరకు డబల్ రోడ్డు వెల్దుర్తి మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు . గత కాంగ్రెస్ ప్రభుత్వంలో వెల్దుర్తి లో ఒకే సబ్ స్టేషన్, ఉండేది కానీ తెరాస ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉమ్మడి మండ లంలో రామాయపోల్లి, ఉప్పులింగపూర్, ధమారంచ, అందుగులపల్లి, అంతేకాక వెల్దుర్తిలో అతిపెద్ద సబ్ స్టేషన్ నిర్మాణం కూడా చేసుకున్నామన్నారు. ప్రస్తుత కాంగ్రె స్ హైడ్రా పేరుతో హైద్రాబాద్ సిటీ ని భయ పెట్టి స్తున్నది అన్నారు. మరోసారి మోసపో వద్దు కెసిఆర్ వెంటే నడుద్దామన్నారు. మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ మండల టిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తల కు పిలుపు నిచ్చారు.

# బర్డ్ ఫ్లూ పై పౌల్ట్రీ ఫామ్ నిర్వాహకులతో అవగాహన



**రామయంపేట, ఫిబ్రవరి 7 ( సిరి న్యూస్) :** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని పశు వైద్యశాలలో మానిటరింగ్ అధికారి డాక్టర్ తిరుపతి ఆధ్వర్యంలో బర్డ్ ఫ్లూ వ్యాధి పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారుల ఆదేశాల పిలుపు మేరకు ముందస్తుగా చర్యల్లో భాగంగా బర్డ్ ఫ్లూ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా ఈ ప్రాంతంలో ఉన్న రామాయంపేట,నార్సింగి,నిజాంపేట మండలాలకు చెందిన పౌల్ట్రీ ఫామ్ నిర్వహిస్తున్న నిర్వాహకులతో ఈ సమావేశంలో వ్యాధి గురించి వివరంగా వారికి తెలపటం జరిగిందని పేర్కొన్నారు.అలాగే బర్డ్ ఫ్లూ వ్యాధి రాకుండా పౌల్ట్రీ ఫామ్ లలో పరిశుభ్రత చర్యలను చేపట్టి ముందస్తుగా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలియపరచారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యులు,వివిధ మండలాలకు చెందిన పౌల్ట్రీ ఫామ్ నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

# రామ,శివ లిఖిత యజ్ఞం

**గజ్వేల్ ఫిబ్రవరి 7(సిరి న్యూస్):** లోకశాంతి కొరకు గ్రామ, గ్రామాన నిర్వహిస్తున్న రామ,శివ లిఖిత మహాయజ్ఞంలో భాగంగా శుక్రవారం రోజు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో కృష్ణాలయంలోని రామాలయం వద్ద 2గంటల పాటు రామనామ స్మరణ మధ్యనరామ,శివ నామాలను లిఖించారు. అనంతరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుకు దేవాలయంలో అందజేశారు. రామరాజు మాట్లాడుతూ శృంగేరి పీఠం వారికి రామకోటి సంస్థ ద్వారా కోట్లాది లిఖిత సంఖ్యను త్వరలో అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు యెలగందుల రాంచంద్రం, కోశాధికారి దూబకుంట మెట్ రాములు, సెక్రెటరీ ఉప్పల వెంకటేశం, అత్తెల్లి లక్ష్మయ్య, అంతునూరి శివకుమార్, దారరాంచంద్రం,బండి శ్రీను, చకిలం చిరంజీవి, ఉప్పల మధు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన పులిమామిడి రాజు



**సదాశివపేట, ఫిబ్రవరి 7 (సిరి న్యూస్):** సదాశివపేట పట్టణంలోని స్థానిక బసవేశ్వర మందిరంలో జరిగినటువంటి నాయికోటి ఉమా దేవి, దయాకర్ ల ప్రథమ పుత్రిక వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు హాజరై వధువు లావణ్య వరుడు ప్రశాంత్ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చెల్మెడ అంజన్న, నాయికోటి వీరేశం, బోడగామా నాగభూషణం,ఉమేష్, కోల్కుందే వీరన్న, తాలెల్మ రాము, సోమ శంకర్, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# గద్దకు ప్రాణం పోసిన రైతు..



**రామాయంపేట, ఫిబ్రవరి 7 (సిరి న్యూస్):** రామాయంపేట మండలం సుతారిపల్లి గ్రామానికి చెందిన యువరైతు కాట్రాల రమేష్ రోజు మాదిరిగా వ్యవసాయ పొలం వద్దకు వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అపస్మారక స్థితిలో ఉన్న గ్రద్ధ కనిపించిందన్నారు. వెంటనే ఆ గ్రద్దను రామాయంపేట పశు వైద్యశాలకు తీసుకెళ్లిన్నట్లు తెలిపారు.. వెటర్నరీ అసిస్టెంట్ భూమేష్ ఆ గద్దకు ఇంజక్షన్లు ఇవ్వడం జరిగింది. దీంతో కోలుకున్న ఆ గ్రద్దను గ్రామ శివారులో విడిచిపెట్టడం జరిగిందని రమేష్ తెలిపారు

# భర్తను కోల్పోయి.. పిల్లల పోషణ భారమై.. ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు



**రామాయంపేట, ఫిబ్రవరి 7 (సిరి న్యూస్):** రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన బుద్దుల మంజుల భర్త జనవరి 26వ తేదీన నాచారంలో డ్యామ్ లో నీట మునిగి మరణించాడు. ఇంటికి పెద్ద మరణించడం, ఎటువంటి ఆదాయం వచ్చే పరిస్థితులు లేకపోవడం, గుడిసెలో జీవిస్తూ జీవనం గడుపుతుంది. మంజులకు కుమారులు అభిరామ్, ఆనంద్, కూతురు వైశాలి ఉన్నారు. ఉండడానికి గూడు లేక గుడిసెలో జీవిస్తూ పిల్లలను పోషిస్తుంది. రోజురోజుకు కుటుంబ పోషణ భారమైపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఎవరైనా దాతలు ముందుకు వస్తే తమ కుటుంబాన్ని ఆదుకున్న వారు అవుతారని వేడుకుంటుంది. ఎన్నికల సమయంలో ఇలాంటి వారిని ఆదుకుంటామని హామీలు ఇచ్చే నాయకులు ఇప్పుడు మంజుల విషయంలో ఏ ఒక్కరు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా ఉంది.

# నిస్వార్థ సేవకు అరుదైన గౌరవం..

- కలెక్టరేట్ సూపరిండెంట్ అశోక్ కు "అవే" సంస్థ జాతీయ అవార్డు..
- నిజాయితీగా సేవలందించినందుకు గుర్తింపు..
- అవార్డును ప్రధానం చేసిన సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ..




**సంగారెడ్డి, ఫిబ్రవరి 7(సిరి న్యూస్):** నిజాయితీగా పనిచేస్తూ నిస్వార్థంగా పారదర్శకంగా ప్రజలకు సేవలందిస్తున్న అధికారికి అరుదైన గౌరవం దక్కింది. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో సూపరిండెంట్ గా పని చేస్తున్న అశోక్ అవినీతికి ఆమడ దూరంగా ఉంటూ నీతివంతంగా తన విధులను నిర్వహిస్తునందుకు గానూ "అవే" సంస్థ జాతీయ అవార్డు ను ఇచ్చి సత్కరించింది. గురువారం సాయంత్రం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ తో పాటు అవే సంస్థ వ్యవస్థాపకులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఏపీ మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ తో పాటు పలువురు అశోక్ కు అవార్డు అందించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎన్వీ రమణ అవార్డు అందుకున్న అశోక్ ను ప్రత్యేకంగా అభినందించారు.రోజురోజుకు పెరుగుతున్న అవినీతి దేశాన్ని పట్టిపీడిస్తున్న వేళ అన్ని ఒత్తిళ్లను తట్టుకొని నీతివంతంగా బాధ్యతలను నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు. ఒకప్పుడు అవినీతికి దూరంగా ఉంటూ నిస్వార్థంగా పనిచేసే అధికారులకు కొదువుండేది కాదన్నారు. కానీ ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితులు, రాజకీయాల్లో పారిశ్రామికవేత్తల జోక్యం, డబ్బు వ్యవస్థలకు పెనుశాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతికి దూరంగా ఉంటూ ప్రజలకు నిజాయితీగా సేవలందించడం చాలా గొప్ప విషయమని, అయినా ప్రస్తుత పరిస్థితుల్లో ఈ విధంగా విధులు నిర్వహించడం కత్తి మీద స్వాముల మారిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నీతికి, నిజాయితీకి కట్టుబడి ఎటువంటి అవినీతికి పాల్పడకుండా నిజాయితీగా పనిచేయడం గర్వకారణమన్నారు. నిజాయితీగా తన విధులను నిర్వహిస్తున్న అశోక్ ను మెచ్చుకున్నారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా నిజాయితీపరులైన అధికారులను గుర్తించి గౌరవిస్తున్న అవే సంస్థ జాతీయ అధ్యక్షుడు ప్రభాకర్ చౌదరి తో పాటు అవే సంస్థ ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అవినీతి పెనుభూతంపై అవే సంస్థ చేస్తున్న పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కలిగించాలని సూచించారు.

## రోగులకు పండ్లు ,భోజనం పంపిణీ



**సంగారెడ్డి, ఫిబ్రవరి 7 ( సిరి న్యూస్):** గిరిజన సంక్షేమ సంగం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జహీరాబాద్ పార్లమెంట్ కాంటెస్టెడ్ స్వతంత్ర అభ్యర్థి జైపాల్ నాయక్ కూతురు జాదావత్ మోక్ష నాయక్ జన్మదినం సందర్భంగా టి.ఆర్.జి నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఏరియాలో చికిత్స నిమిత్తం వచ్చినవారికి,అనర్హులకు భోజనం ప్యాకెట్లను జైపాల్ నాయక్ వారి కుటుంబ సభ్యులతో కలసి అందజేశారు ఈ కార్యక్రమంలో ఆకాష్ నాయక్, ఆనంద్ నాయక్ పాల్గొన్నారు.

## మాజీ 17వ వార్డ్ కౌన్సిలర్‌కు సన్మానం




**అందోల్, ఫిబ్రవరి 7 సిరి న్యూస్:** అందోల్ జోగిపేట మున్సిపల్ 17వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు )కు వార్డ్ ప్రజలు సన్మానం చేశారు. చిట్టిబాబు అంటే అందరికి కలుపుకుపోయే గుణం ఉన్నవాడు చిట్టిబాబు అని పలువురు కొనియాడారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఎవరికి ఆపదలో ఉన్న అండగా ఎప్పుడు నేనుంటానని అన్నారు. మళ్లీ మీ అందరూ ఆదరిస్తే మళ్లీ మీ సేవ చేయడానికి నేను ముందుంటానని మనవార్డ్ అభివృద్ధికై తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో ఇంకా ఎంతో అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఆటో యూనియన్ అధ్యక్షుడు చోటుఖాన్, మరియు గ్రామ సభ్యులు, మహిళలు, యూవకులు తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి నియోజకవర్గంలో పలు వివాహ్ వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి స్థానిక నాయకులు ఉన్నారు.**- సిరి న్యూస్, సంగారెడ్డి**



# ఉపాధ్యాయులు ఎస్‌జిటి అభ్యర్థికి ఓటెయ్యాలి

- ఎస్‌జిటి రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సంకినేని మధుసూదన్ రావు నామినేషన్ దాఖలు



**వెల్దుర్తి, ఫిబ్రవరి 7 సిరి న్యూస్ :** ఎస్జీటీ యూనియన్ బలపరిచిన కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా సంకినేని మధుసూదన్ రావు నామినేషన్ శుక్రవారం రోజున దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌జిటి రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎస్‌జిటి ఉపాధ్యాయులకు ఎంఎల్‌సి ఓటు హక్కు లేకపోవడం వల్ల ఎస్‌జిటి ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఉన్న నిర్లక్ష్య వైఖరిని తప్పుపడుతూ ఎస్‌జిటి ల తరపున గ్యాడ్యుయేట్స్ ఎంఎల్‌సి బరిలో అభ్యర్థిని రంగంలోకి దించడం జరిగిందని తెలిపారు. గురుకుల ,మోడల్,కెజిబివి, సాంఘిక సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయులందరూ సంఘాలకతీతంగా ఎస్‌జిటి అభ్య ర్థికి మద్దతు ఇస్తు సుంకినేని మధుసూదన రావుగెలుపు కోసం మేము చేస్తున్న కృషికి సహకారం అందించాలని కోరారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం గారు మాట్లాడుతూ ఎస్‌జిటి సమస్యల కోసం సంకినేని మధుసూదన్ రావు 2008 లో ఎస్‌జిటి స్థాపించి ఎస్‌జిటి కేడర్ సమస్యల పరిష్కారానికి కృషి చేసి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని ఒప్పించి ఎస్‌జిటి ఉపాధ్యాయులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇప్పించడమే కాకుండా ఎక్కువ సంఖ్యలో ప్రమోషన్లు కూడా ఇప్పించడం జరిగిందన్నారు. . ప్రాథమిక పాఠశాలల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించిన, పేద,బడుగు,బలహీన వర్గాల విధ్యార్థులకు గుణాత్మక విద్య అందించేందుకు కృషి చేసిన సంకినేని మధుసూదన్ రావు గారిని గెలిపించడానికి అందరం కలిసి ముందుకు వెళ్ళాలని తెలిపారు.

ఈ సందర్భంగా సంకినేని మధుసూదన్ రావు గారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక విద్యా పరిరక్షణే లక్ష్యం గా ఏర్పాటైన ఎస్జీటీ యూ నియన్ అప్పటి అధ్యక్షులైన శ్రీ సంకినేని మధుసూదనరావు అప్పటి ముఖ్యమంత్రి గారాయిన డాక్టర్ వైఎస్ఆర్ ద్వారా రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించడమే కాకుండా ప్రతి పాఠశాలకు స్కావెంజర్ వ్యవస్థ ఏర్పాటు చేయు విషయంలో ప్రభుత్వం మరియు అధికారులను మెప్పించి నేడు ప్రతి పాఠశాలలో సర్వీస్ పర్సన్ ఏర్పాటుకు విశేష కృషి చేసిన వ్యక్తిగా ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రభుత్వ విద్యా రంగంలో 3 దశాబ్దాల తరబడి పనిచేసిన వ్యక్తిగా ఉద్యోగ ఉపాధ్యాయ విద్యారంగ, నిరుద్యోగ సమస్యల పట్ల పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తిగా ప్రైవేటు ఉపాధ్యాయులు అధ్యాప కుల సమస్యల పట్ల మరియు నిరుద్యోగుల కొరకు జాబ్ క్యాలెండర్ అమలు చేయిం చడం కోసం ,సిపిఎస్ రద్దు కొరకు కృషి చేస్తానని పేర్కొనడం జరిగింది. ఉపాధ్యా య నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం తనని గెలిపించాలని ఆయన కోరడం జరిగింది.వారిని ఎస్‌జిటి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కరివేద మహిపాల్ రెడ్డి ,అరికెల వెంకటేశం గార్లు నామినేషన్ పత్రాలు అందించి అభినందనలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దొడ్ల శ్రీనివాస్ రెడ్డి , కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.